కోటి విద్యలు......

# నాటక ప్రకటన

శ్రీ పి. శివరామ్

సాయంకాలం మూడున్నర గంటలు. కాలువగట్టు. ఒక వ్యక్తి నిలుపబడిఉన్నాడు. అతని ప్రక్కనే ఒకయువతి సుమారు పాతిక సంవత్సరాల వయస్సుది అతని భుజముపైనున్న కండువా పట్టుకొని "అయ్యయ్యో నన్ను అన్యాయం చేస్తారటండీ నేనేం పాపం చేసానండీ. అగ్ని సాక్షిగా పెండ్లాడిన భార్యను నన్ను ఈలావదలి వెళ్ళుట న్యాయంకాదు. నాయందు ఎంతో ప్రేమగా మెలగేమీరు నాతో ఇరుగు పొరుగు అమ్మలక్కలు గట్టిగానేనా మాట్లాడటం ఇష్టపడని మీరు, ఇంతదయలేనివారై ఈ కారణంలేని అలుక ఏమిటండీ" అని ఆమె అతనినిపట్టుకొని కదలనీయక కంటి నీటితో అరుస్తూంది. ఇంతలో నలువు నాలుగు ప్రక్కలనుండి గుమి గూడుతారు. అందులో ఒక తలనెరిసిన పెద్దమనిషి. నాయనా ఏమిటీ తగాదా? "అబ్బా ఏమిటోనండీ ఈ మనిషెవరో ఏమో ఏమిటోనండి ముక్కు మొగం ఎరుగని నన్ను ఇలా నలుగురిలో పట్టుకొని నాభర్త అంటు అల్లరి చేస్తోంది. ఈమెవరో నాకు తెలియదు స్వామి నాకు పెళ్ళిలేదు పెటాకులులేదు కట్టుకున్నా లేకపోయినా ఈ పాపఖర్మ ఎక్కడిదీ. తెల్లారి ఎవరి ముఖం చూసానో భగవంతుడా!"

అయ్యయ్యో. అదేమిటండీ అగ్నిసాక్షిగాపెళ్ళాడి లేదని బొంకుతున్నారా? అవ్వ! చూశారా అయ్యా ఈయన నాభర్తండి. ఐదుఏళ్ళనుంచీ కాపరం చేస్తున్నాము. నేనెవరో తెలియనట్లు మాట్లాడుతున్నారు. అయ్యో, ఏమండీ ఈ పిల్లనైనా చూడండీ ఎలా బిక్కముఖం పెట్టుకొని చూస్తోందో. మృదువైన మీ హృదయం పాషాణం ఎలా అయిందండీ? మాట మీరుతున్నావు నీసంగతి నాకు తెలియదు తెలియదు ముమ్మాటికీ తెలియదు సిగ్గుండాలి పరాయి మగాడిని,

ఆ, ఆ, పరాయిమగాడా ఎంతమాట నావల్ల ఏదోషము లేకుండా ఏమిటీ అన్యాయం నాకేమిటండీ ఈ అగ్నిపరీక్ష? (బొంగురుపోయిన గొంతుతో) మీరు వదలి పోయేటట్లయితే నాగొంతు మీ చేతులతో నులిమి మరీపొండి ఈ పసిగుడ్డును మీ యిష్టమువచ్చినట్లు చేసుకోండి ఒక మనవాడామె ఏమిటీరాద్ధాంతం ఏదో మొగుడు పెళ్ళాం అన్నాక పేచీలొచ్చాలు రాకమానాయా? సర్దుకుపోవాలి. గాని అయినా అబ్బాయి ఆడదాన్ని ఇలాబాధ పెట్టడం భావ్యం కాదు అయినా ఆ, మీ ఇంటిపేరేమి నాయనా ఏం చేస్తుంటావు?

ఆ. చెప్పొచ్చారు లెద్దురు ఆవిడ మొఖం నేనెరుగను నామొఖం ఆమె ఎరుగదు మధ్య మీ ఈ సంబంధం కలపటమేమిటి? రోడ్డుమీద అడామొగా కనబడితే మొగుడూ పెళ్ళాం ఇంతేనా మీ ఊహ? "మళ్ళీ అదేమాటండీ, ఈ ఉంగరం మీరు పెళ్ళినాడు పెట్టినది కాదూ కాదటండీ దీనిలో రాయి మీ సెలక్షన్ అని తీసుకొచ్చింది కాదండీ మనం ఆదర్శజీవితం గడపాలని భారతమాతకు పన్నెలు దిద్దాలని ఏమేమో అనేవారు జ్ఞాపకం లేదండీ? అందుచేతనే కదు నేనీఖద్దరు చీరెలు ధరించడం అని కళ్ళనీళ్ళు పెడుతుంది. ఛీ ఛీ అదేపాట నీవెవరివో తెలియదని చెప్తొంటే, అని అంటూండగానే నలుగురిలో ఒక పెద్దమనిషి ఏమిటయ్యా గంటనుంచి చూస్తున్నాము. ఆమె అలోలక్ష్మణా అని మొత్తుకుంటోంటే ఏమిటా నీలుగుడు! మర్యాదగా తీసుకొని వెడతావా? లేకపోతే పంపించాలా? ఇద్దరు యువకులు అతనిపై చెయ్యి చేసుకోబోతారు.

నలుగురిలోంచి తప్పుకొని ఇద్దరు పకపకనవ్వుతూంటే చేరిన పెద్ద మనుష్యులు ఒకరి మొఖాలు ఒకరు చూసుకుంటుంటారు. యువతీ యువకుడు మరీ విరగబాటుగా నవ్వుతో వుంటారు.

అమ్మాయి తన హాండ్ బాగ్‌లో నుంచి సువర్ణాక్షరాలు గల పత్రాలు ప్రజలకి పంచుతుంది. ఆ పత్రాల్లో నేటి రాత్రి బంగారువారి సత్రమున "రంగూన్ రౌడి" అను నాటకము ప్రదర్శింప బడును. తప్పకచూడండి అని ఉంటుంది చదవటంవిని ముసలాయన "వీళ్ళ అసాధ్యంకూల ఇంత గందరగోళం ఈ నాటక ప్రకటన గురించా బాగు బాగు అని! అంటూండగానే ఆ నాటక పాత్రధారులు కిలకిల నవ్వుకుంటూ పోయారు.